

## తిరుమల శ్రీవారికి బంగారు కానుక



**ప్రజాశక్తి- తిరుమల:** శ్రీవారికి కోటి 25లక్షల విలువ చేసే 2 కిలోల బంగారు శంఖం, కూర్మ పీఠాన్ని ఇన్ఫోసిస్ అధినేత సుధా నారాయణమూర్తి దంపతులు విరాళంగా అందజేశారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తుల కైంకర్యాలకు వినియోగించే బంగారు అభిషేక శంఖం, కూర్మ పీఠాన్ని ఈవో ధర్మారెడ్డికి ఆదివారం అందజేశారు. నారాయణమూర్తి దంపతులను ఈవో శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయగా వారు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

# ఆశాజనకంగా 'ఖరీఫ్'



**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

ఈ ఏడాది ఖరీఫ్ ఆశాజనకంగా ఉండబోతోందని వ్యవసాయశాఖ జేడి మురళికృష్ణ అన్నారు. ఆదివారం ప్రజాశక్తితో ఖరీఫ్ సాగుపై ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు వేరుశనగ వేసే పనిలో నిమగ్నమయ్యారు. విత్తనపంపిణీ సకాలంలో రైతులు అందించడం జరిగింది. వాతావరణ పరస్థితులను బట్టి ఈఏడాది ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా. ఈ ఖరీఫ్‌లో 91,441 హెక్టార్లలో ఖరీఫ్ పంటలుసాగు అయ్యే అవకాశముంది. ఖరీఫ్ సాధారణ వర్షపాతం ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో 2941.02 మి.మిగా నమోదు కావడం జరిగింది. చిత్తూరు 914.7, తిరుపతి 1124, అన్నమయ్య 945 నమోదు సాధారణ వర్షపాతం కంటే 7.6 శాతం అధికం గతేది ఖరీఫ్‌లో అంటే 2022లో 1,88,301 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం చిత్తూరు 95,701 తిరుపతి 24,865, అన్నమయ్య 67,735 హెక్టార్లలో సాగు విస్తీర్ణం మొత్తంగా 1,42,744 కాగా గతేడాది చిత్తూరు 76,922, తిరుపతి 22,471, అన్నమయ్య 49,351 హెక్టర్లలో ఖరీఫ్ సాగు చేశారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తున్న నేపధ్యంలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ముందస్తుగా పంపిణీ చేయడం జరిగింది. రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకుల ద్వారా ఈక్రాప్ బుకింగ్ చేయడం, యాప్లో నమోదు చేస్తున్నాం. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచత పంటల బీమా, పంట నష్టం పెట్టుబడి రాయితీ, కనీస మద్దతు ధర, సున్నా వడ్డీ, పంట రుణాలు రైతులకు అందిస్తున్నాం. జిల్లాలో రబీ 2021లో 96,808 ఆన్‌లైన్ ఈ పంట యాప్ నందు నమోదు చేసి 56,789 మంది రైతులకు ఆధార్‌తో అనుసంధానం చేశాం. వైఎస్ఆర్ సున్నా వడ్డి పథకం రైతులు పంటలు వేసే సమయంలో పెట్టిబడిగా ఉపయోగపడుతోంది. లక్ష రూపాయలు రుణం తీసుకొని సంవత్సరం లోపు తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ వర్తిస్తుంది. 2021 సంవత్సరంల రబీలో 7,950మంది రైతులకు వైఎస్ఆర్ సున్నా వడ్డి పథక ద్వారా 2.12 కోట్లు వడ్డీ రాయితీ క్రింద రైతుల ఖాతాల్లో జమచేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఒకొక్క రైతు కుటుంబానికి కౌలు రైతులతో సహా ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సాయం అందించేలా రైతు భరోసా పథకాన్ని 2019-20 ఆక్టోబర్ 15 నుండి అమల్లో తీసుకొచ్చింది. భూమి లేని బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టి, కౌలు రైతులకు ఏడాదికి రూ.13,500లు ఆర్థికసాయం అందించడం జరుగుతోంది. 2019- 20లో 1,9,730మంది రైతులకు రూ.240.83కోట్లు ప్రభుత్వం అందించింది. రైతు భరోసా కేంద్రాలు జిల్లాలో 251 ప్రారంభమైయ్యాయి. శాశ్వత ప్రాతిపదికన 246 నూతన రైతుభరోసా కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయి. ప్రతి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను ఏర్పాటు చేశాము. ఈ కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, క్రమిసహహార మందులు, డిజిటల్ కియోస్కీ ద్వారా సరఫరా చేయడంతో రైతు విజ్ఞాన కేంద్రం నడుపుతున్నాము. అనుభవం కలిగిన శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.



చిత్తూరు వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ

# కొత్త రేషన్ కార్డులెప్పుడో..?

- జిల్లాలో సుమారు 20 వేలకు పైగా దరఖాస్తులు
- మార్పులు, చేర్పులకు ఎదురుచూపులు
- అర్హులైన లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు



**ప్రజాశక్తి - బాలాయపల్లి:**

**అంగట్లో అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది జిల్లాలో రేషన్‌కార్డుల వ్యవహారం. రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లాలో రేషన్ బియ్యంరాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా రేషన్‌కార్డుల్లో ఇతర కుటుంబసభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. ఒక వైపు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడం, మరో వైపు పాత రేషన్‌కార్డుల్లో చేర్పులు, మార్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు.**

**ఆహార భద్రత కార్డులు..**

జిల్లాలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 1092 రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెలా పేదలకు ఉచిత బియ్యం, రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది. జిల్లాలో మొత్తం 5,27,852 రేషన్ కార్డులుండగా ఇందులో 3,93,354 ఆహార భద్రతా కార్డులు, 24,352 అంత్యోదయ కార్డులు,746 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ప్రతినెల సుమారు 11,197 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సుమారు 10,87,297 మందికి పౌరసరఫరాశాఖ ద్వారా పంపిణీ చేస్తున్నారు.

**కొత్త కోడళ్లకు దక్కని రేషన్..**

రేషన్‌కార్డులో (ఆహార భద్రతకార్డు) పేర్లను సులభంగా తొలగిస్తున్నా.. అదే స్థాయిలో పేర్ల చేర్పును చేపట్టకపోవడంతో పుట్టింటి నుంచి మెట్టింటికి వెళ్లిన కొత్త కోడళ్లకు రేషన్ కోటా దక్కని పరిస్థితి ఎదురవుతోంది. వివాహమై ఇంటిపేరు మారిన రేషన్‌కార్డులో మాత్రం పేరు నమోదు కావడం లేదు. జిల్లాలో వేల మంది కొత్తకోడళ్ల పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్న.. అధికారులు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి ఈ విషయమై మూడేళ్లుగా దరఖాస్తులు పేరుకుపోయాయని తెలుస్తోంది. పేర్లు తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరంగా కొనసాగుతోంది. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌ను ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర్పడుతోంది.

**పేరుకుపోతున్న దరఖాస్తులు..**

పెళ్లి కాగానే కార్డుల నుంచి పేర్లు తొలగుతాయని కొందరు యువతులు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంటున్నారు. వారి పేరుతో ఉన్న యూనిట్‌ను అధికారులు తొలగిస్తున్నారు. అత్తారింటి కార్డులో పేరు చేర్చే ఆప్షన్ లేకపోవడంతో కొందరు తొలగింపునకు అంగీకరించడం లేదు. సదరు కార్డులు అలాగే కొనసాగుతుండగా పలు గ్రామాల్లో పేర్లు తొలగించాలని తహసీల్దార్లకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు విచారణ చేసి తొలగిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో రేషన్‌కార్డులో ఒక్క పేరు కూడా చేర్చలేదని అధికారులు అంటున్నారు. మూడేళ్లలో పేరు నమోదుకు నిరీక్షిస్తున్న వారి సంఖ్య సూమారు 20వేలకు పైచిలుకు ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా పెళ్లి, వేరు కాపురం ఉంటున్న వారు కొత్తకార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల సంఖ్య కూడా భారీగానే ఉంది.

**తొలగింపులు సులువే..**

ఐదేళ్లలో మరణించిన వారి పేర్లు ఇంకా కొనసాగు తుండటంతో యూనిట్ల సంఖ్య అలాగే ఉండటం వల్ల రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కొత్తగా పెళ్లి అయినవారు మతిచెందిన వారి వివరాలు సేకరించి తొలగిస్తున్నారు. పెళ్లి అయిన వెంటనే పేరు తొలగింపునకు స్థానికంగా మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత అధికారి విచారణ చేసి తహశీల్దారు లాగిన్‌కు పంపిస్తారు. పేరు తొలగిచినట్లు తహసీల్దారు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం తీసుకొని డీఎస్ఓ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. విచారణ చేసి పేరు చేరుస్తారు. దీనికి కమిషనరేట్ నుంచి ప్రత్యేక అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా అత్తారింటికి ఉన్న కార్డులో మాత్రమే పేరు చేరుతుంది. కొత్తగా పెళ్లైన జంటకు మాత్రం కార్డు జారీ అయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం ఆప్షన్ ఇస్తే పరిశీలించి నమోదు చేస్తామని సంబంధిత అధికారులు అంటున్నారు.

**ప్రభుత్వానికి నివేదిస్తున్నాం...**
**జిల్లా సివిల్ సప్లయి అధికారి**

జిల్లాలో రేషన్‌కార్డుల్లో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాం. కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుల వివరాలను పంపుతున్నాం. కొత్త కార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చే మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం.

# రూపురేఖల్లో మార్పు- మౌలిక వసతులు పెంపు

**ప్రభుత్వబడులపై పెరుగుతున్న ఆసక్తి**
**సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట రమణారెడ్డి**

**ఇంటర్వ్యూ**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నాడు- నేడుతో చిత్తూరు, తిరుపతి జిల్లాలోని ప్రభుత్వబడుల రూపురేఖల్లో సమగ్ర మార్పులతో నాడు- నేడు మొదటి, రెండ దశల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖల్లో మార్పులు వచ్చాయి. అమ్మఒడితో ప్రభుత్వబడుల్లో చేరేవారి సంఖ్య పెరిగింది. గతేడాది 30వేల మంది ప్రభుత్వబడుల్లో ప్రైవేట్ పాఠశాల నుంచి చేరారు. ఈ ఏడాది కూడా భారీ విద్యార్థుల ప్రభుత్వ బడుల్లో చేరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఫలితంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అమ్మఒడి, నాడు- నేడు, గోరుముద్ద, జనగన్న విద్యాకానుక వంటి పథకాలను అమలు చేస్తోందని సమగ్రశిక్షా అభియాన్ పిఒ వెంకట రమణారెడ్డి తెలిపారు. ప్రజాశక్తితో సమగ్రశిక్షా అభియాన్ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేస్తూ....

**ప్రజాశక్తి:** జగన్న విద్యాకానుక 2022-23 విద్యాసంవత్సరానికి ఎంత మందికి పంపిణీ చేశారు?

**పిఒ:** జగన్న విద్యా కానుక పథకం ద్వారా అన్ని యాజమాన్య ప్రభుత్వ పాఠశాలో చదువుతున్న 3,37,386మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, మూడు జతల యూనిఫామ్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్‌లు, బెల్టు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, పాఠ్యపుస్తకాలతో వర్క్‌బుక్స్ ఉచితంగా అందించడం జరిగింది.

**ప్రజాశక్తి :** నాడు- నేడు కార్యక్రమం జిల్లాలో ఎలా జరగుతోంది?

**పిఒ:** మనబడి నాడు- నేడు పథకం ద్వారా మొదటి విడతలో ఉమ్మడి జిల్లాలో 1,533 పాఠశాలలో సుమారు 354 కోట్ల అంచనాతో పనులు చేపట్టి పూర్తి చేశాం, రెండో విడతలో 1,183 పాఠశాలలు 30 జూనియర్ కళాశాలలో సుమారు 424 కోట్ల అంచనాతో పనులు పేపట్టడం జరిగింది. ఇప్పటి వరకు 109.54 కోట్లు ఖర్చు చేశాం.



**ప్రజాశక్తి:** నాడు-నేడు పథకంలో ఎలాంటి పనులు చేపట్టవచ్చు..?

**పిఒ:** నాడు- నేడు కింద నిరంతర నీటి సరఫరాతో మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, మినరల్ వాటర్ ప్లాంట్, పిల్లలు, ఉపాధ్యాయులు తరగతి గదులకు ఫర్నీచర్ ఏర్పాటు, పాఠశాల భవనాలు ప్రహరీగోడకు రంగులు, మేజర్, మైనర్ మరమత్తులు చేపట్టవచ్చు. గ్రీన్‌గ్లోస్సీ చాక్‌బోర్డు ఏర్పాటు, ఇంగ్లీష్ ల్యాబ్, ప్రహరీ గోడల నిర్మాణం, వంట గదుల నిర్మాణం, రిపేర్లు, తరగతి గదులు నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల రిపేర్లు, ఆట వస్తువుల కోనుగోలు చేపట్టవచ్చు.

**ప్రజాశక్తి:** నాడు- నేడు రెండో విడతలో ఎన్ని పాఠశాలలు ఎంపిక చేశారు?

**పిఒ:** నాడు- నేడు కింద చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1,343 ఎంపిక చేయడం జరిగింది. రూ.39,988.5కోట్లు ఖర్చు చేస్తున్నాం. అన్నమయ్య జిల్లాలో 269 పాఠశాలల్లో రూ.8.446.5కోట్లు ఖర్చు చేస్తున్నాం.

**ప్రజాశక్తి:** ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ఎలా జరుగుతోంది...?

**పిఒ:** జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 1,844 పాఠశాలలో విద్యార్థులకు 14,61,664 పాఠ్యపుస్తకాలు మొదటి సెమిస్టర్ తిరుపతి టెక్స్ బుక్స్ డిపో నుండీ జిల్లా కేంద్రానికి అక్కడి నుండీ ఎంఈఒ పాయింట్లకు సరఫరా చేసి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఒక్కడా మిస్‌యూజ్ కాకుండా విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకొని పుస్తకాలను పంపిణి చేయాలని ఎంఈఒలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ఫీజు నియంత్రణ ఎత్తివేయాలి

**డిగ్రీ కళాశాల యాజమాన్యం డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న హేమచంద్ర నాయుడు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** శ్రీవేంకటేశ్వరా యూనివర్శిటీ ఆధ్వర్యంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యజమాన్యాల అత్యవసర సమావేశం ఆదివారం చిత్తూరు వద్ద సిరి ఫుడ్‌పార్క్‌లోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈసమావేశంలో 22 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఫీజు నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ వారు నిర్ధారించిన కళాశాల ఫీజులు పరిశీలించి సవరించాలని, ప్రభుత్వం కళాశాలలకు తగ్గించిన ఫీజులను సుమారు రూ. 20,000ల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 24 ప్రకారం డిగ్రీ అడ్మిషన్లు 25శాతం కంటే తక్కువ ఉన్న కళాశాలలకు 2023-24 విద్యాసంవత్సరానికి అనుమతి లేదని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 కళాశాలలను రద్దు చేశారని ప్రభుత్వం ప్రకటించిందని అయినా కళాశాలలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా అనుమతులు రద్దు చేయడం ఏ మాత్రం సరికాదని విమర్శించారు. వెంటనే అలాంటి కళాశాలలకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఒక్కో కోర్సుకు ప్రాసెసింగ్ ఫీజు రూ.75,000లుఅపరాధ రుసుంతో కట్టించుకొని, ఇప్పుడు అనుమతులు రద్దు చేయడం భావ్యం కాదని, ఇలాంటి కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 ఉన్నాయి. వాటికి కూడా వెంటనే అడ్మిషన్లు చేసుకోవటానికి అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. పై డిమాండ్ల విషయంలో డిగ్రీ కాలేజీల రాష్ట్ర కమిటీ ఇది వరకే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని, ఆ కేసు తీర్పు మంగళవారం హియరింగ్‌కు రానుందని కాబట్టి కోర్టు తీర్పును అనుసరించి బుధవారం ఎపిహెచ్ఈఆర్ఎంసి కార్యాలయం ముట్టడించడానికి రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలలు నిర్ణయించాయని పేర్కొన్నారు. తదుపరి తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిగ్రీ కళాశాలలు స్వచ్ఛందంగా నిరవధిక సమ్మె చేయాలని సమావేశం తీర్మానించిందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కాళాశాలల యజమాన్యం సంఘం నాయకులు శేషారెడ్డి, సురేంద్రరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, వివిధ డిగ్రీ కళాశాల యజమాన్యం పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ అనారోగ్యంతో మృతి



హేమంత్ కుమార్ (ఫైల్ ఫోటో)

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:**

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం అయ్యప్ప గారి పల్లి పంచాయతీ తోటవారి పల్లి గ్రామం చెందిన హేమంత్ కుమార్ హాల్దార్ ర్యాంకులో పనిచేయుచున్నారు. ఉద్యోగిరిత్యా చండీఘర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం అనారోగ్య కారణంతో ఆర్మీ క్యాంపస్ చండీగఘర్‌లో చికిత్సపొందుతూ మతి చెందారు. హేమంత్ కుమార్‌కి భార్య వందన, పాప, బాబు ఉన్నారు. చాలా కాలంగా పాకాలలో భారత మెట్టలో హేమంత్ కుమార్ భార్య పిల్లలతో నివసించేవారు. మూడు నెలలుగా తోటవారిపల్లెలో తల్లిదండ్రులు అనారోగ్య కారణంగా గ్రామంలోనే ఉంటున్నారు. హేమంత్ కుమార్ గత పది రోజుల క్రితమే విధుల నిమిత్తం చండీఘర్‌కు వెళ్లారు. ఆదివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన జవాన్ భార్య, పిల్లలు బంధువులు చండీఘర్‌కి బయలుదేరారు. సోమవారం మధ్యాహ్నం స్వగ్రామానికి మతదేహం తీసుకుని రానున్నారు. పది రోజుల క్రితం గ్రామంలో కలివిడిగా తిరిగిన హేమంత్ కుమార్ మతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హెలిఫ్యాడ్ ఏర్పాటుకు సన్నాహాలు

**ప్రజాశక్తి- వెంకటగిరి:** వెంకటగిరి పట్టణ పరిధిలోని విశ్వోదయ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమతి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగడానికి హెలి ప్యాడ్‌ను రోడ్డు భవనాల శాఖ ఈఈ రామాంజనేయులు ఆధ్వర్యం, పర్యవేక్షణలో భూసాయల్ పరీక్షలు చేసి పైగట్టు మట్టిని ఒక అడుగు లోతు తవ్వి ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెలికాప్టర్ దిగడానికి ఆటస్థలంలో ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. సీఎం కాన్వాయ్ విశ్వోదయ కళాశాల నుంచి తిరుపతి మార్గంలో ఉన్న ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపం పక్కన బహిరంగసభకు వెళ్లే మార్గాన్ని రోడ్డుకి ఇరువైపులా మున్సిపల్ అధికారులు శుభ్రం చేయిస్తున్నారు. 21వ తేదీ అధికసంఖ్యలో రానున్న ప్రజానీకాన్ని దష్టిలో ఉంచుకుని తిరుపతి మార్గంలోని భారత్ పెట్రోల్ బంకు దగ్గర బస్సులు పార్కింగ్, బహిరంగ సభ ఎదురు విఐపిల పార్కింగ్, పక్కన వివిఐపిల పార్కింగ్, పాఠశాలల్లో, విశ్వదయ డిగ్రీ కళాశాలలో వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈఏర్పాట్లు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఎమ్మార్వో పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య, ఆర్అండ్ బి ఏఈ బాబు ఉన్నారు.

# బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి



**ప్రజాశక్తి- సోమల:** సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ బంగ్లా వద్ద నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం పలువురు మంత్రికి అర్జీలను అందజేశారు. టీటీడీ బోర్డు మెంబర్ పోకల అశోక్‌కుమార్, మండలస్థాయి ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈనెల 23వ తేదీ విజయవాడలోని సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో రాష్ట్ర రేషన్‌డీలర్ల సంఘం ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం మహాసభకు ఆహ్వానం పలుకుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సదుం, సోమల చౌకదుకాణ డీలర్ల సంఘం అధ్యక్షులు హేమచంద్రారెడ్డి, అక్కులప్పలు ఆహ్వానపత్రిక అందజేశారు. సెక్రెటరీ ఖాదర్బాషా, నాగభూషణం రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి స్వాధీనం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ ఆశీర్వాదం

**ప్రజాశక్తి- వికోట:** మండలంలోని గత నాలుగు రోజుల నుంచి గంజాయి సరఫరా చేస్తున్న వారిపై వికోట సిఐ ఆశీర్వాదం ఉక్కుపాదం మోపారు. గత నాలుగు రోజుల నుంచి నాలుగు కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. శనివారం సాయంత్రం ప్యార్నంబట్ రోడ్డు రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా తమిళనాడుకు చెందిన ముగ్గురిని అదుపులో తీసుకొని విచారించినట్లు తెలిపారు. వారు నాకినేరి సరిహద్దు ప్రాంతంలో ఓ వ్యక్తి నుంచి కొనుగోలు చేసి గంజాయి సరఫరా చేస్తున్నామని అంగీకరించినట్లు చెప్పారు. చింతమకులపల్లి పంచాయతీ కుదవగడ్డకు చెందిన సుబ్రహ్మణ్యం (32), తమిళనాడు రాష్ట్రం చెందిన ఆసిఫ్ రహ్మాన్ (22), ఇమ్రాన్ అహ్మద్(22), కైసర్ హుస్సేన్ (21)లను అరెస్టు చేసి వారి వద్ద సుమారు 5కిలో గంజాయి రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి మొత్తం విలువ సుమారు రూ.3,20,000లుగా అంచనా వేశారు. గత నాలుగు రోజుల నుంచి ఇప్పటివరకు 16 కేజీల గంజాయి పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆశీర్వాదం, ఎస్సై మనోహర్ తెలిపారు. అనంతరం ఈ కేసును ఛేదించిన ఎస్సై మనోహర్, ఏఎస్ఇ.జైకష్ణ, ఇతర పోలీసు సిబ్బందిని అభినందించారు.

## ఐక్యపోరాటాలతోనే సాధికారత సాధ్యం



**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఐక్య పోరాటాల ద్వారానే వడ్డెర్ల సాధికారత సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్రరాజు అన్నారు. ఆదివారం చిత్తూరులోని సమావేశ మందిరంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వడ్డెర సంక్షేమ సంఘం డైరెక్టర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంఘం ఎంపికైంది. అధ్యక్షులుగా చిత్తూరుకు చెందిన రవీంద్రరాజు కార్యదర్శిగా డివిఎస్ మనీ కోశాధికారిగా గుడిపాల మండలానికి చెందిన సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా రవీంద్రరాజు మాట్లాడుతూ వడ్డెర్లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు వీరిని అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలంటే ఐకమత్యంతో ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మొదట వడ్డెర సంక్షేమ సంఘం కమ్యూనిటీహాల్ స్థలం కోసం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. వడ్డెర సంక్షేమ సంఘం యువత కార్యవర్గం ఎంపిక అధ్యక్షులుగా వై.హరిబాబు కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం డైరెక్టర్లు మొగిలి ఈశ్వర్ మనోహర్, నాయకులు పాల్గొన్నారు.

## విఆర్ఒ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులుగా బాలాజీరెడ్డి

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** విఆర్ఒల సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులుగా బాలాజీరెడ్డి నియమితులైయ్యారు. ఆదివారం బాలాజీరెడ్డి చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభం, చిత్తూరు డివిజన్ అధ్యక్షులు మార్కొండ, వీఆర్వోలు, దొరస్వామి, శరత్, కరుణాకర్, మునిరత్నం పాల్గొన్నారు.



# నేలపై కూర్చుని పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

**ప్రజాశక్తి-గంగవరం:** ఉపాధ్యాయుడు చిన్న పిల్లలతో నేలపై కూర్చుని వారితో కలిసిపోయి వారి మనోభావాలను తెలుసుకొని వారికి అనుగుణంగా పాఠాలు చెబుతుండటం చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. సహజంగా అయితే ఉపాధ్యాయుడు కుర్చీపై కూర్చుని బెత్తం పట్టుకొని విద్యార్థులపై పెత్తనం చెలాయిస్తూ, తమకు తోచిన కొన్ని పాఠాలను బోధించి ఎప్పుడెప్పుడు సమయం అయిపోతుందా అన్న ఆలోచనలో ఉన్న ఈ రోజుల్లో దానికి విరుద్ధంగా మండలంలోని కీళ్లపట్ల గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు తులసినాద నాయుడు విద్యార్థులను తన సొంత బిడ్డలా భావించి, వారితో సమానంగా నేల మీద కూర్చొని పాఠాలు చెబుతూ వారితో కలిసి ఉండటం చూసి పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని ప్రజాశక్తి పలకరించగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఉపాధ్యాయుని చూస్తే అభిమానం, సంతోషంగా ఉండాలని, భయం ఉండకూడదని అప్పుడే వారు మనం చెప్పిన విధంగా విద్య నేర్చుకుని ముందుకు సాగుతారని తెలిపారు. పిల్లలలో రకరకాల మనస్తత్వాలు, నడవడికలు ఉంటాయని, దానిని తెలుసుకొని


విద్యార్థుల మధ్యలో కూర్చుని పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

చదువు చెప్పగలిగితే ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలతో పాటు తమ గ్రామానికి, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు గడిస్తారని అన్నారు. చిన్నతనంలో పిల్లలు అన్నం తినక మొరాయిస్తే వారి తల్లి కనపడిన చందమామను చూపించి గోరుముద్దలు తినిపించి వారి ఆకలిని తీర్చే విధంగా విద్యార్థులను కూడా వారికి నచ్చే విధంగా పాఠాలు చెబితే తప్పక వారు ఆ పాఠాలను నేర్చుకుంటారని అన్నారు. తన పాఠశాలలో చదివే 60 మంది విద్యార్థులు ఏకధాటిగా నూరు పద్యాలు చెబుతున్నారు అంటే తాను ఎంత శ్రమపడి వారిలో చేర్పనం తెస్తేనే ఆ స్థాయికి చేరుకుంటారని తెలిపారు. వారిలో పట్టుదల పెరగడానికి తన సొంత నిధులతో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి బహుమతులు వితరణ చేసి, వారికి క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు అందించడంతో మిగతా విద్యార్థులు కూడా పట్టుదలతో తాము కూడా బహుమతులు పొందాలన్న ఆలోచనతో వారికి ఇష్టం ఉన్న లేకపోయినా విద్యార్థులతో పోటీపడి విద్యలను క్రీడలలోనూ రాణిస్తారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా బోధించడం గ్రామస్తులను ఆశ్చర్య పరుస్తుందని, ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు సైతం ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ ఉపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు నడుచుకుంటే పాఠశాలతో పాటు గ్రామం బాగుంటుందని పలువురు అంటున్నారు.

## నియోజకవర్గ వాల్మీకి సంఘ సమావేశం


సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు

**ప్రజాశక్తి-గుడిపల్లి:** కుప్పం నియోజకవర్గంలోని వాల్మీకి సంఘ సమావేశం కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో వాల్మీకి కులానికి అన్ని విధాలుగా ఆర్థిక పరంగా సహాయ అందించే వారని, ఈ ప్రభుత్వంలో వాల్మీకుల ఊసే లేదని, ఇలాంటి ప్రభుత్వానికి 2024లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. మండల, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్క వాల్మీకి కుటుంబం తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడుపల్లి మండలం వాల్మీకి నాయకులు బెటప్ప నాయుడు, టీఎం బాబు నాయుడు, నియోజకవర్గ వాల్మీకి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి



మాట్లాడుతున్న ఆముదాల మురళి

**ప్రజాశక్తి-పలమనేరు:** పిల్లలకు పుస్తకాలను చదవడం అలవాటు చేసినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని శతావధాని ఆముదాల మురళి అన్నారు. ఆదివారం స్థానిక కళామందిరంలో 'పుస్తకాలతో కాసేపు' అనే అంశం మీద చర్చ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆముదాల మురళి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠ్యేతర పుస్తకాలను చదివేలా ప్రోత్సహించాలన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు మాట్లాడుతూ అన్ని సందర్భాల్లోనూ పుస్తకాలను బహుమతులుగా ఇచ్చే అలవాటును ప్రోత్సహించాలన్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమన్నారు. కార్యక్రమంలో రచయితలు మాధవరెడ్డి, తారక రామ, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, శివశంకర్ రెడ్డి, సంస్థ కార్యదర్శి పుష్ప, యల్లంపల్లి నరేంద్ర, శ్రీపురం శీతా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



1987- 88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** చిత్తూరు మండలంలోని నరసింగ రాయిని పేట ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇక్కడ 1987-1988వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన వారు ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. 35 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి స్నేహమేరా జీవితం అంటూ పాత జ్ఞాపకాలతో సందడి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 90 మందికి పైగా పూర్వ విద్యార్థులు కలిశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులైన రాజారెడ్డి, జయ చంద్రారెడ్డి, కోదండ పిళ్లై, పుష్పావతి, శ్రీనివాసులు, కష్ణ, ఉమాపతి నాయుడు సుభాషిని, లోకనాథరెడ్డి, రమేష్ లను విద్యార్థులందరూ ఘనంగా సత్కరించారు.

## వైభవంగా సుదర్శన హోమం


సుదర్శన హోమం చేస్తున్న అర్చకులు

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** మండలంలోని వేపంజేరి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో సుదర్శన హోమంను వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆస్థాన మండపంలో అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ 31వ రోజు సుదర్శన హోమం నిర్వహించారు. ఈ పూజలకు తిరుపతికి చెందిన రూపేంద్ర, శ్రీశైలం కు చెందిన ప్రసాద్, బెంగళూరు సిటీకి చెందిన రవి నరసింహన్, రాఘవన్, చెన్నైకి చెందిన రక్షన్ ఉభయదాలుగా వ్యవహరించారు. టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన భాగవతారని రంజితం, హరికథ కాలక్షేపం చేయగా, వెంకటేశ్వర భక్తి గీతాలు, అన్నమయ్య కీర్తనలు భాగ్యలక్ష్మి పాటలు పాడారు. అనంతరం ఉభయదారులకు ఆలయ సాంప్రదాయ ప్రకారం పట్టు వస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అర్చకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ కె.ఎస్.శ్రీధర్, సు మిత్రా శ్రీధర్, ఆలయ మేనేజర్ వెంకటేష్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కణంమిట్ట గ్రామంలో నరసింహ మందడి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రమేష్ యాదవ్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఉదయం లేవగానే గంట పాటు నడవాలని.. వ్యాయామం చేయాలని అప్పుడే మన ఆరోగ్యం బాగుంటుందని, బీపీ, షుగర్, గుండెపోటు వంటి వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. వైద్య శిబిరంలో సుమారు 500 మందికి వైద్య సేవలు అందించారు. పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె శ్రీనివాసులు రెడ్డి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవిరాజు, డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ సుభాషిణి, అధ్యక్షులు రామచంద్రరాజు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు, కార్యదర్శి గోపీకష్ణ, టి రఘునాథరెడ్డి, కోశాధికారి టి గుణశేఖర్‌రెడ్డి, వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో బలిజ కులస్తులు ముందుకు సాగుదాం

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** ఐకమత్యంతో బలిజ కులస్తులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతామని రాష్ట్ర కాపు సంక్షేమ సేన కార్యానిర్వహక కార్యదర్శి గోపి రాయల్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్వేటినగరం శ్రీ ధర్మరాజుల దేవస్థానం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి కే. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపి రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27శాతం బలిజ, కాపులు ఉన్నారని మనం అనుకున్న వారే రాజ్యాధికారంలో ఉంటారని పేర్కొన్నారు. మన మందరం ఒకే మాట మీద ఉంటూ మన కులస్తులైన పవన్ కళ్యాణ్‌కు రాజ్యాధికారం అందించడానికి కృషి చేయాలని కోరారు. భావితరాల యువతకు మేలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు లోకనాథ నాయుడు అన్నారు. కాపులు అభివృద్ధి చెందాలంటే మొదట బలిజ కులస్తులందరూ విద్యావంతులైనప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కార్యదర్శి కడప రవి మాట్లాడుతూ మన పక్కనే ఉన్నవారు పేదవారైనప్పుడు తమకు తోచిన సహాయం అందించాలని తెలిపారు. జీడీ నెల్లూరు కాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు కే.ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు రూ.లక్ష వితరణ చేయనున్నట్లు ప్రకటించారు. కాపు సమస్యలపై తన వంతు కృషి చేస్తానని


మాట్లాడుతున్న జీడీ నెల్లూరు సంఘం అధ్యక్షులు ప్రసాద్ రాయల్

హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకున్న జీడీ నెల్లూరు కాపు సంఘం అధ్యక్షులు కే.ప్రసాద్ రాయల్, రవికుమార్ (కార్వేటి నగరం), జి.నాగరాజు రాయల్ (శ్రీరంగరాజపురం), రమేష్ రాయల్ (పెనుమురు), సి.ఎం వెంటష్ రాయల్ (పాలసముద్రం), చిరంజీవి రాయల్ (వెదురుకుప్పం) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రాజశేఖర్, గాజుల నరసింహులు, యువరాజు, కుమార్ రాయల్, రాజేష్, రామూర్తి రాయల్, లోకేష్ రాయల్, కష్ణ రాయల్, ఆరు మండలాలకు చెందిన బలిజ కులస్తులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భాగంగా నూతన అధ్యక్షులను పలువురు సన్మానించారు.

## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణుడు

**ప్రజాశక్తి-కుప్పం:** ఆషాఢ మాసం గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని చందం కాలనీలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ త్రైత సిద్ధాంత ఆదికర్త – శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల త్రైత సిద్ధాంత భగవద్గీతలో శ్రీ కృష్ణుని నిజ భావంను పొందు పరిచారు. శ్రీ కృష్ణుడే జగద్గురువు అని నిరూపించారు... కాబట్టి ప్రతి మనిషీ త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి గురు పౌర్ణమి రోజున శ్రీ కృష్ణ పరమాత్మనే గురువుగా పూజించాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షుడు



సభ్యులు కష్ణ, నాగరాజు, ప్రకాష్, కష్ణారెడ్డి, సుధాకర్, శరవణ, వెంకటేష్, చరణ్, కృష్ణ, ఇందిరా, రాధా, తిమ్మక్క, వెంకటలక్ష్మి, యశస్విని తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వారపుసంతలో ప్లాట్‌ఫాంల ఏర్పాటు


ప్లాట్‌ఫాంల నిర్మాణ పనులు

**ప్రజాశక్తి-సోమల:** స్థానిక వారపుసంతలో వ్యాపారస్తులు వ్యాపారం చేసుకునేందుకు వాటర్ షెడ్ నిధులతో ప్లాట్‌ఫాంలను ఏర్పాటు చేస్తున్నారు. వ్యాపారస్తులు గతంలో మట్టి ప్లాట్‌ఫాం మీద వ్యాపారం చేసేవారని ప్రస్తుతం రూ.4.20 లక్షలతో 4 ప్లాట్‌ఫాం లను ఏర్పాటు చేయడంతో వారికి ఆ బాధ నుండి ఉపశమనం కలిగి వ్యాపారం చేసుకునేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు.

## గురివి దేవరలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** మండలంలోని వీరప్పల్లి పంచాయతీలో గల మారప్పల్లిలో ఆదివారం గురివి దేవర ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానంతో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎన్.అమరనాధ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రజలందరూ పాడి పంటలతో ఆర్థికంగా అభివద్ధి చెందాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.



## 18న ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** ఈనెల 18వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ జరుగుతుందని ఎంపీడీవో శ్రీదేవి, మండల ఉపాధి ఏపీవో శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ రాజ్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, వెటర్నరీ శాఖ అధికారులు పాల్గొనాలని వారు కోరారు.

## ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండలంలోని కమ్మనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల రాసిన టెన్త్‌క్లాస్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీకి సెలెక్ట్ అయిన ఎం.ప్రేమ్ కుమార్ (575), ఎల్.రోహిత్ (575) విద్యార్థులను ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి సెలెక్ట్ అయ్యి మీ తల్లిదండ్రులకు, మీకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు.





1. ఎం ప్రేమ్ కుమార్, 2. ఎల్ రోహిత్

# ఆటో కార్మికుడికి నివాళులు

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అంకయ్య మొదటి వర్ధంతి సందర్భంగా స్థానిక కార్వేటి నగరం రోడ్డు సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పుత్తూరు పట్టణ ఆటో వర్క్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఆటో వర్క్స్ యూనియన్ అధ్యక్షులు కాశిం బాషా మాట్లాడుతూ పుత్తూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు అంకయ్య మతి బాధాకరమని..ఆయన మనసున్న ఆటో యూనియన్ లీడర్ అన్నారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్, ఉపాధ్యక్షులు కిరణ్, దత్తాత్రేయ, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి లక్ష్మీపతి, ఈసీ మెంబర్ పయణి, పెద్ద అంకయ్య, జయచంద్ర, హమీద్



బాషా, దాము, చిన్న, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అప్సర్‌కు ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** స్థానిక ముస్లిం కులానికి చెందిన అప్సర్‌కు ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మెరుగైన చికిత్సకు చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతను త్వరగా కోలుకోవాలని కార్వేటినగరం ఆర్కేఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003 బ్యాచ్ విద్యార్థులు అప్సర్ కుంటుంబ సభ్యులకు ఆదివారం రూ.11 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆర్కేఎస్ఆర్ పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పటాలమ్మకు ప్రత్యేక పూజలు


పటాలమ్మకు పూజలు నిర్వహిస్తున్న పూల కుటుంబ సభ్యులు

**ప్రజాశక్తి-పుంగనూరు:** రామసముద్రం రోడ్డు పెట్రోల్ బంకు సమీపంలోని పటాలమ్మ తల్లికి ఆదివారం పుంగనూరులోని పూల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రజలు భారీగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతి ఏడాది పటాలమ్మ తల్లికి పూల వంశస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం ఆనవాయితీ. ఈ ఏడాది ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పూల త్యాగరాజు, కాంట్రాక్టర్ రమణ, జనార్ధన్, భక్తులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనం చేయాలి



**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠనం చేయాలని మండల భగవద్గీత ప్రచారకులు బాలాజీ అన్నారు. ఆదివారం మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో భగవద్గీత ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాభారత యుద్ధ కాలంలో శ్రీకష్ణుడు అర్జునులకు ఉపదేశించినది గీతోపదోషమే భగవద్గీతని, భగవద్గీతలో అన్ని మతాలకు సంబంధించిన సారాంశం కలదన్నారు. కార్యక్రమంలో భగవద్గీత ప్రచారకులు మునిరత్నం, కిరణ్, ఈశ్వర్, లతా, సరళ, దేవి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌వైజర్లను ఆప్కాస్‌లో విలీనం చేయాలి

**ప్రజాశక్తి-చిత్తూరు టౌన్:** ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు, సేల్స్ మ్యాన్‌ల సమావేశం ఆదివారం మిట్టూరులో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు, సేల్స్ మ్యాన్ కేటగిరీలకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని, వీరిని ప్రభుత్వం ఆప్కాస్‌లో విలీనం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి.గోపీనాథ్, కే.మణి, దాసరి చంద్ర, కే.రమాదేవి, పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ దస్తగిరి అన్నారు. ఆదివారం ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపరాదని, పిల్లలకు బైకులు ఇచ్చి తల్లిదండ్రులు ప్రమాదాలకి గురి చేయకూడదని తెలిపారు. పిల్లలు ఎవరైనా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురిచేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మునికష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎస్ఐ దస్తగిరి

## ట్రాక్టర్ బోల్తా... ముగ్గురికి తీవ్రగాయాలు


క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్తున్న 108 సిబ్బంది


**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. పలమనేరు మండలం టి.వడ్డూరుకు చెందిన సిద్దప్ప కుమారుడు అంజి (20), అతని భార్యలక్ష్మీదేవి, పీలేరుకు చెందిన హరిబాబుతో పాటు మరో ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మహిళలు మామిడికాయలు కోసే పని నిమిత్తం ట్రాక్టర్లో ఆదివారం కొళత్తూరు నుంచి పెద్దపంజాణికి బయలుదేరారు. మార్గమధ్యలో కొళత్తూరు సమీపంలోని చెరువువద్ద ట్రాక్టర్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అంజి, లక్ష్మీదేవమ్మ, హరిబాబుకు తీవ్రగాయాలయ్యాయి. అనంతరం సంఘటనా స్థలానికి గ్రామస్థులు చేరుకొని ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టి గాయపడ్డవారిని 108 అంబులెన్స్‌లో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

**ప్రజాశక్తి-వి.కోట:** తమిళనాడు రాష్ట్రం నుండి ఆంధ్ర మీదుగా కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వి.కోట పోలీసులు శనివారం రాత్రి వాహనంతో సహా పట్టుకున్నారు. స్థానిక ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో నాకాబంది నిర్వహిస్తుండగా తమిళనాడు నుంచి కర్ణాటక వైపు వస్తున్న అశోక్ లేల్యాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో బియ్యాన్ని గుర్తించారు. అనంతరం పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని అందులోని సుమారు 50 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వి.కోట రూరల్ సిఐ ఆశీర్వాదం మాట్లాడుతూ మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అక్రమంగా చట్ట విరుద్ధమైన వస్తువులను ఎవరన్నా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వినాయక ఉన్నత పాఠశాలకు అవార్డు


ఉత్తమ అవార్డు అందుకుంటున్న వినాయక పాఠశాల కరస్పాండెంట్

**ప్రజాశక్తి-కుప్పం:** కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఇండియన్ ఐకాన్ వారు మండలంలోని తంబీగానీపల్లిలో గల వినాయక ఉన్నత పాఠశాలకు 2023వ సంవత్సర ఉత్తమ పాఠశాల అవార్డు అందించారు. ఆదివారం ఢిల్లీలోని వివాంత తాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాండిచ్చేరి లెఫ్ట్ గవర్నర్, భారతదేశ తొలి మహిళా ఐపిఎస్ అధికారి కిరణ్ బేడీ చేతుల మీదుగా ఈ అవార్డును వినాయక పాఠశాల కరస్పాండెంట్ డా.ఎం.క్రిష్ణ అందుకున్నారు. కార్యక్రమంలో ఢిల్లీ దక్షిణ జిల్లా కలెక్టర్ మీకల చైతన్య ప్రసాద్, కేంద్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ అవార్డు మా పాఠశాలకు రావడం ఎంతో గర్వంగా ఉందని, భవిష్యత్తు లో మరిన్ని ఉన్నతమైన అవార్డులు రావడానికి కృషి చేస్తామని తెలిపారు.

## బలిజ కులస్తులను బీసీలో చేర్చాలి

**ప్రజాశక్తి-వి.కోట:** బలిజ కులస్తులను బీసీలో చేర్చాలని మండల బలిజ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు ఎంఆర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన వి.కోటలో బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆత్మీయ సమావేశం ఆ సంఘ అధ్యక్షుని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో బలిజ సామాజిక వర్గం అధికంగా ఉన్న ప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా తమకు ప్రభుత్వం సముచిత ప్రాధా న్యత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బలిజ కులస్తులకు కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బలిజ జాతి అభ్యున్నతికి హాజరైన ప్రముఖులు పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు బాల గురునాథ్, పొట్టు భాస్కర్, ఎంవి దేవరాజులు, శ్రీనివాసులు, ముకుంద, సతీష్, ధీరజ్, శివ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పొట్టు భాస్కర్

గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
గూడూరు
O.S.NO.223 / 2020

యన్. మస్తాన్ ......వాది

Vs

కె. మునితులసి ......ప్రతివాది

**నోటీసు**

టు, కలతూరు మునితులసి, S/o ముని రాఘవులు, దాసరివీధి, వడమాల టౌన్ మరియు మండలం, చిత్తూరు జిల్లా.

వాది పై దావా మీ మీద దాఖలు చేసియున్నందున మీకు పై దావా ఒ.యస్.నెం. 223/2020 మీకు నోటీసుకు గాను తేది. 11-08-2023 న వాయిదా ఉన్నందున మీరు ఉదయం 10 గం॥లకు పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోనియెడల,మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు,
పి. భాస్కర్ రావు,
వాది యొక్క అడ్వకేట్